క్లుప్తంగా

బీసీ కులగణన చేపట్టాలి



దీక్షలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు

పెద్దపల్లిరూరల్: బీసీ కులగణన చేసి అందుకనుగుణంగా రిజర్వేషన్లను సవరించాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఎస్పీ ఆధ్వర్యంలో రిలేదీక్షలు చేపట్టారు. స్థానిక బస్టాండ్ వద్ద చేపట్టిన దీక్ష శిబిరంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గొట్టి రాజు మాట్లాడారు. జనాభాలో బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీల జనాభా ఎక్కువగా ఉందని, అందుకనుగుణంగా రిజర్వేషన్లు లేక నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర కార్యదర్శి దాసరిహనుమయ్య, నాయకులు సవిత, శేఖర్, బాబు, అరుణ్, శ్రీధర్, అనిల్, స్వప్న, రియాజ్, శారద, రంజీత్, అరుణ తదితరులున్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



క్రీడా సామగ్రి అందిస్తున్న సతీశ్

జూలపల్లి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జెట్టిసతీశ్ సూచించారు. క్రికెట్ కిట్టు కావాలని వడ్కాపూర్ విద్యార్థులు కోరగా విషయాన్ని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ దృష్టికి తీసుకెళ్లగా, క్రీడా సామగ్రిని పంపిణీచేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ లక్ష్మణ్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. సేవాదళం యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు బొద్దుల సాయినాథ్, ఎలిగేడు మండల ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, సంపత్, గట్టయ్య, ఆంజనేయులు, అజయ్, అరుణ్ ఉన్నారు.

రంగవల్లి విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందిస్తున్న ప్రణీత్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ శాంతినగర్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంక్రాంతి ముగ్గులపోటీల్లో విజేతలకు సొసైటీ అధ్యక్షుడు నల్లాల ప్రణీత్ బహుమతులు అందించారు. గౌతమినగర్ సొసైటీ ఆఫీస్‌లో అధ్యక్షుడు గోపాల్‌రావు రంగవల్లిలో మహిళలకు బహుమతులు అందించారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

ఓదెల: గణతంత్ర వేడుకల సందర్భంగా పద్మ హన్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హన్మయ్య, ఉపసర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షుడు గ్యారవేని నాగరాజు ఓదెల మండలం హరిపురం, కనగర్తి పాఠశాలల అభివృద్ధికి రూ.2.28లక్షలు విరాళం అందించారు. ఈ సందర్భంగా హన్మయ్య రూ. 2 లక్షలు, ఉపసర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షుడు గ్యారవేని నాగరాజు హరిపురం పాఠశాలలో లైట్లు, ఫ్యాన్లు, వైరింగ్ ఇతరత్రా పనులకు రూ.28 వేలు విరాళం అందించారు. హెచ్‌ఎం నరేంద్రచారి, మహేందర్‌రెడ్డి, కార్యదర్శిశ్రీనివాస్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థికసాయం

యైటింక్లయిన్‌కాలనీ: జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ మనాక్ అవార్డుకు ఎంపికైన రామగిరి మండలం చందనాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి డి.హర్షితకు గణతంత్ర వేడుకల్లో భాగంగా సైన్స్ టీచర్ ప్రశాంతరాణి, సర్పంచ్ దాసరి శంకరయ్య, హెచ్‌ఎం శ్రీనివాస్ రూ.5వేలు ప్రోత్సాహక నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా హర్షితను శాలువతో ఘనంగా సన్మానించారు. పాఠశాల కమిటీ చైర్మన్ స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు



విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

కమాన్‌పూర్: మండలంలోని గొల్లపల్లెలో గురువారం నిర్వహించిన బొడ్రాయి, భూలక్ష్మీ, పోచమ్మ, నవగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాల్లో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శీలారపు అనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల అధ్యక్షుడు భూంపెల్లి రాజయ్య, పెండ్యాల రాజు, శ్రీనివాస్ తదితరులున్నారు.



టూటౌన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ అఫ్జలోద్దీన్



ఆర్ఎఫ్‌సీఎల్ పాఠశాలలో సాంస్కృతిక నృత్యం చేస్తున్న విద్యార్థులు

మువ్వన్నెల రెపరెపలు

సాక్షినెట్‌వర్క్: పెద్దపల్లి,రామగుండం,మంథని నియోజకరవర్గాల్లో గురువారం గణతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కార్యాలయాల్లో, సింగరేణి వ్యాప్తంగా, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జెండా వందనం నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పారిశ్రామిక వాడలు, వ్యవసాయ సహకార సంఘాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ప్రభుత్వ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.



గౌరవ వందనం చేస్తున్న సోమారపు సత్యనారాయణ



జెండా ఎగురవేస్తున్న ఎంఎస్. రాజ్‌ఠాగూర్



సుల్తానాబాద్ కోర్టు ప్రాంగణంలో మెజిస్ట్రేట్ ప్రియాంక



సుల్తానాబాద్ మున్సిపల్ ఆఫీస్‌లో జెండావందనం



కాంగ్రెస్ ఆఫీసువద్ద మాజీ ఎమ్మెల్యే విజయ్



జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే చందర్



జెండాకు వందనంచేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఘనంగా వసంత పంచమి



రామగుండం: అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు



సామూహిక అక్షరాభ్యాసంలో చిన్నారులు



ముత్తారంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

పెద్దపల్లిరూరల్/రామగుండం/యైటింక్లయిన్‌కాలనీ/సుల్తానాబాద్/కాల్వశ్రీరాంపూర్/ఎలిగేడు/ముత్తారం/ఓదెల: పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో గురువారం వసంత పంచమి సందర్భంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో సరస్వతీ మాత విగ్రహాలు ఆవిష్కరించి పూజలుచేశారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులకు విద్యాసామగ్రి అందించారు.

ప్రజాసమస్యలపైనే కాంగ్రెస్ పోరాటం

- తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో అంతా మోసమే
- మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు
- పెద్దపల్లిలో హాథ్ సేహాథ్ జోడోయాత్ర ప్రారంభం



బీఆర్ఎస్ వైఫల్యాలు వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్: బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నా సీఎం కేసీఆర్ చేసిందేమి లేదని మోసపూరిత పాలన సాగిస్తున్నాడని, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు ఆరోపించారు. పెద్దపల్లిలో గురువారం హాథ్‌సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూనే ప్రజాసమస్యలపై కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ప్రజలకు కనీస వసతులు లేవని ఆవేదన వ్యక్తంచేశారు. డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇస్తామన్న పాలకుల మాటలు నీటిమూటలయ్యాయన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. జెడ్పీటీసీ సభ్యులు స్వరూప, ప్రకాశ్‌రావు దామోదర్‌రావు, సారయ్యగౌడ్, వరప్రసాద్, అన్నయ్యగౌడ్, అబ్బయ్యగౌడ్, కౌన్సిలర్లు రాజయ్య, రాజు, రఫీక్, వరప్రదీప్, రాజలింగం, తిరుపతి, రామన్న, నాయకులు బి.సురేశ్‌గౌడ్, సంపత్, సుభాష్‌రావు, మల్లయ్య, నాజీం, శోభ, సర్వర్ పాష, జగదీశ్, రియాజ్ తదితరులున్నారు.

డ్రెయినేజీ నిర్మాణంలో నిర్లక్ష్యం



నిరసన తెలుపుతున్న డీవైఎఫ్‌ఐ నాయకులు

కోల్‌సిటీ: గోదావరిఖని శివాజీనగర్‌లోని మున్సిపల్ కూరగాయల మార్కెట్ పక్కనున్న ప్రధాన నాలా ప్రహరీ నిర్మాణం పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తుండడంపై డీవైఎఫ్‌ఐ నాయకులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు సాగర్ మాట్లాడుతూ.. స్థానిక 31వ డివిజన్‌లోని శివాజీనగర్ కూరగాయల మార్కెట్ పక్కన ప్రధాన నాలా ప్రహరీ, కల్వర్టు కూలి ప్రమాదకరంగా ఉందన్నారు. దీని నిర్మాణానికి నగరపాలక సంస్థ రెండు నెలల క్రితం ఓ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించినప్పటికీ, ఇంత వరకు పూర్తిచెయ్యలేదని ఆరోపించారు. నిత్యం ఎంతోమంది కూరగాయల మార్కెట్‌కు ఈ దారిగుండా వచ్చివెళ్తుంటారని, ప్రమాదకరంగా మారిన నాలా ప్రహరీ, కల్వర్టుపై పాలకవర్గం, అధికారులు స్పందించి చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరసనలో డీవైఎఫ్‌ఐ నాయకులు చంద్రగిరి కృష్ణ కుమార్, మొగిలిచర్ల సురేశ్, మున్వర్, వీరభద్రం, సాయి తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయం సందర్శన



కూలీలతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధు

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని గురువారం జెడ్పీచైర్మన్ పుట్టమధు సందర్శించారు. కమ్యూనిటి హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేయించిన జెడ్పీచైర్మన్‌కు గౌడసంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పొలం పనులకు వెళ్తున్న కూలీలతో కొద్దిసేపు మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేంచికల్‌పేటలో రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని తనవంతుగా సహాయసహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బొల్లపెల్లి శంకర్‌గౌడ్, కొండ వెంకటేశ్, ఎంపీటీసీ గోడిసెల ఉమ, గౌడ సంఘం అధ్యక్షుడు బైరి అంజయ్యగౌడ్, నారగోని శ్రీహరి, సదయ్య, లింగయ్య పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్

ఓదెల: మల్లికార్జునస్వామి ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఫిబ్రవరి 18,19 తేదీల్లో నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు, చేయాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఆలయ చైర్మన్ మేకల మల్లేశంయాదవ్, ఈవో సదయ్య, జూనియర్ అసిస్టెంట్ కుమారస్వామి ధర్మకర్తలు పాల్గొన్నారు.

బీసీ మహిళను అగౌరవపరుస్తారా?



శ్రావణిని కలిసిన జిల్లా పద్మశాలీ నాయకులు

పెద్దపల్లిరూరల్: మున్సిపల్ చైర్మన్‌గా బీసీ మహిళా ఉండడాన్ని జీర్ణించుకోలేక జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అహంకార ధోరణితో శ్రావణిని అవమానపర్చడంపై పద్మశాలీ సంఘం నాయకులు మండిపడ్డారు. జగిత్యాలలో గురువారం శ్రావణి ఇంటికి వెళ్లి పరిస్థితులపై ఆరాతీసి ఓదార్చారు. మహిళను నలుగురిలో అవమానపరిచేలా మాట్లాడి మానసిక వేదనకు గురిచేసిన ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలని పద్మశాలీ డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సతీశ్ డిమాండ్ చేశారు. నాయకులు రమ, శ్రీనివాస్, బాలయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.

రక్తదానంతో ప్రాణదానం



రక్తదానం చేస్తున్న దాతలు

కాల్వశ్రీరాంపూర్: రక్తదానం ప్రాణదానమని తహసీల్దార్ అనుపమరావు అన్నారు. గురువారం కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో పూర్వవిద్యార్థులు స్థాపించిన నాందీట్రస్ట్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో తహసీల్దార్ పాల్గొని రక్తదానంచేశారు. రక్తదానం మరొకరికి ప్రాణదానమని ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి అన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు, ప్రజా ప్రతినిధులు యువకులు సుమారు 40 మంది రక్తదానం చేశారు. కరీంనగర్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు దాతల నుంచి రక్తం సేకరించి సర్టిఫికెట్లు అందించారు.

గంగాపురి వాసికి డాక్టరేట్



సంతోష్‌గౌడ్

మంథని: మున్సిపల్ పరిధిలోని గంగాపురికి చెందిన మాచిడి సంతోష్‌గౌడ్‌కు ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్ ప్రకటించింది. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన తెలుగు సాహిత్యం సమగ్య అధ్యయనం అనే అంశంపై విశ్రాంత ప్రొఫెసర్ ననుమాస స్వామి పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు తెలుగు శాఖ తరపున డాక్టరేట్ ప్రకటించారు. ఉస్మానియా యూనివర్సిటీ తరపున రాష్ట్రం నుంచి ఓబీసీ నేషనల్ ఫెలోషిప్‌కు ఎంపికైన తొలివిద్యార్థి కావడం విశేషం.

దర్గాలో ప్రత్యేక పూజలు



ప్రార్థనలు చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు గ్రామంలోని దర్గాలో గురువారం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్ చేపడుతున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు టీఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి జిలా పార్లమెంట్ అధ్యక్షుడు ఎండీ. వాజీద్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాయికుమార్, శ్రీను, జున్ను, సతీశ్, రాజేశ్, కుమార్, తేజ, శ్రావణ్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడికి సన్మానం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంపీపీ

ధర్మారం: మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శివకృష్ణను ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జెడ్పీటీసీ పుస్కూరి పద్మజ ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం స్థానిక జీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్స్‌కు ఎంపికైన శివకృష్ణను ఎంపీపీ, జెడ్పీటీసీలతో పాటు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సహకార సంఘాల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముత్యాల బలరాంరెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ధర్మపురి ఆలయ డైరెక్టర్ జైన రాజమౌళి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు ఎగ్గెలస్వామి, ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, కూరపాటి శ్రీనివాస్, ఎండీ.బాబా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

శభాష్ సాయికృష్ణ



సాయికృష్ణను సన్మానిస్తున్న గ్రామస్తులు

రామగిరి: మండలంలోని కల్వచర్లకు చెందిన కొలిపాక సాయికృష్ణ పోర్టబుల్ ఫ్లూయిడ్ కూలింగ్ డివైజ్ పరికరం తయారు చేసి స్టేట్ ఇన్నోవేటర్ సెల్‌ద్వారా ఇంటింటా ఇన్నోవేటరుగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సర్పంచ్ గంట పద్మ సాయికృష్ణను శాలువాతో సన్మానించారు. అనంతరం పద్మశాలి సేవా సంఘం, పద్మశాలి ఉద్యోగ సంఘం నాయకులు సత్తయ్య, సారయ్య సన్మానించారు. ఉపసర్పంచ్ కనకయ్య, హెచ్‌ఎం వనజ, టీచర్లు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

రామగిరి: మండలంలోని కల్వచర్లకు చెందిన నిరుపేద యువతి ఇరుగురాల రవళి వివాహానికి గురువారం లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్థికసాయం అందించారు. గ్రామానికి చెందిన శంకర్, రాజేశ్వరి దంపతుల మొదటి కూతురు రవళికి వివాహం నిచ్చయమైంది. పెళ్లి ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న లయన్స్‌క్లబ్ సభ్యులు బెల్లం జ్యోతి, శ్రీనివాస్ దంపతులు కొంత నగదు, వివాహ పట్టువస్త్రాలు అందించారు. గద్దం శ్రావణ్ వెండిమెట్టెలు, రత్నాపూర్ ఉపసర్పంచ్ సత్యారెడ్డి నగదు, డాక్టర్ శరణ్య బియ్యం అందించారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధానకార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, సెంటినరీ కాలనీ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మొల్మూరు శ్రీనివాస్, సభ్యులు టీవీ సురేశ్‌బాబు, సత్యనారాయణ, చంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తొట్ల రాజు, నూనె కొముురయ్య, శంకర్, ఆదివరహ దేవస్థాన డైరెక్టర్ బొంపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రం

- నాణ్యమైన పత్తికి మద్దతు ధర
- ఈ నామ్ పద్ధతిన కొనుగోళ్లు
- మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి దేవరాజ్ పృథ్వీరాజ్

పెద్దపల్లిరూరల్: జిల్లాకేంద్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మార్కెట్ కమిటీ ప్రత్యేకశ్రేణి కార్యదర్శి దేవరాజ్ పృథ్వీరాజ్ తెలిపారు. నాణ్యమైన క్వింటాల్ పత్తిని ప్రభుత్వ మద్దతు ధర రూ.6,380, కనిష్ఠంగా రూ.6,280కి కొనుగోలు చేస్తారని పేర్కొన్నారు. మండలంలోని నిమ్మనపల్లి పరిధిలో గల మహాలక్ష్మి జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవచ్చని సూచించారు. మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు ఈ–నామ్ పద్ధతినే సాగుతున్నాయన్నారు. రైతులు తమ పత్తి దిగుబడులను ఉదయం 9గంటలలోపే యార్డుకు తెచ్చి లాట్ నంబరు పొందాలని, తర్వాత బిడ్డింగ్, కాంటా మధ్యాహ్నం వరకు పూర్తవుతాయని వివరించారు.